నర్సింహులపేట: మామిడి తోటలను పరిశీలిస్తున్న అధికారి మరియన్న

మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న

నర్సింహులపేట/మహబూబాబాద్ రూరల్/ మరిపెడ, అక్టోబర్ 19: మామిడి సాగులో రైతులు సస్యరక్షణ, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లో మామిడి తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లాలో 13,006 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారని, ప్రస్తుతం తోటలు ఇగురు, కొమ్మ దశలో ఉన్నాయన్నారు. తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి నష్టం చేస్తాయని, వాటి నివరణాకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు చేసి సేంద్రియ పద్ధతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

క్రీడాకారిణి దీప్తికి సన్మానం

దీప్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దంతాలపల్లి, అక్టోబర్ 19: పారా ఒలంపిక్స్ అథ్లెటిక్స్ విభాగంలో భారతదేశం తరపున పాల్గొని కాంస్య పతకాన్ని సాధించిన వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తిని శనివారం మండల కేంద్రంలోని అక్షర హైస్కూల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు, మండల ఇన్‌చార్జి ఎంఈవో శ్రీదేవి దీప్తిని శాలువాతో సన్మానించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి దీప్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం దీప్తి మాట్లాడుతూ గురువులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాకహంతోనే పతకాలు సాధించానని, ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య, వైస్‌ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అనిల్, సుకన్య, పద్మ, భవాని, స్నేహిత, ప్రవీణ్, యాకన్న, రమేశ్, రవి, ధనమ్మ, దేవేందర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు M/s Shriram Finance Ltd. Thirumalagiri Branch వారు ఇచ్చిన బోగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిష్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి బోనగిరి రేణుక, భర్త: నాగయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారముకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లైయిములు, తనఖాలు, అగ్రిమెట్ కోర్టు వివాదము తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

గ్రామం: తొర్రూరు, ఇంటి నెంబరు:3-69/4/1కు చెందిన విస్తీర్ణం 200 చ.గ.లు. సరియగు 167.22 చ.మీ.లు ఖాళీ స్థలంలో నిర్మితమైన రేకుల ఇల్లు కట్టుబడి 150 చ.అ.లు హద్దులు: తూర్పు: పులి శ్రీనివాస్ గారి ఖాళీ స్థలం, పడమర: బోగ సోమయ్య గారి ఇల్లు, ఉత్తరం: బోనగిరి నాగయ్య గారి ఖాళీస్థలం, దక్షిణం: మెయిన్ రోడ్డు. హద్దులుగా గల ఇల్లు మరియు ఖాళీ స్థలం గ్రామ పంచాయితీ & గ్రామం: తొర్రూరు, రెవెన్యూ మండలం. పాలకుర్తి జనగాం జిల్లా ప.జిల్లా ప్రజాపరిషత్తు, కొడకండ్ల సబ్ రిజిస్ట్రారు, వరంగల్ జిల్లా రిజిస్ట్రారు గారి పరిధిలో ఉన్నది. ఇట్టి ఇల్లు గ్రామ కంఠం పరిధిలో కలదు.

సం/- **నల్లెల్ల సురేందర్,** న్యాయవాది
ఇంటి నం.1-8-489, హరిత రెసిడెన్సీ,
బాలసముద్రం, హనుమకొండ,
ఫోన్ నెం.9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా క్లయింటు M/s Shriram Finance Ltd. Thirumalagiri Branch వారు ఇచ్చిన బోగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిష్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి ముత్యం సతీష్, తండ్రి: సోమయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారముకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు, ఛార్జీలు, క్లైయిములు, తనఖాలు, అగ్రిమెట్ కోర్టు వివాదము తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

పురపాలక సంఘం తొర్రూరు, మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ పరిధిలో గల తొర్రూరు పట్టణములోని రెవెన్యూ సర్వే నెం.211& సర్వే నెం.212/1నకు కొత్త సర్వే నెం.212/A మింజులో ప్లాటు నెం.5&6 (పార్టు)లలో ఖాళీ స్థలం విస్తీర్ణం సమము 160.11 చ.గ.లు సమము 133.85 మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. (సమీప డోర్ నెం.21-0)
హద్దులు: తూర్పు: ప్లాటు నెం.4లోని స్థలము, పడమర: ప్లాటు నెం.6(పార్టు)లోని స్థలము, ఉత్తరం: బొమ్మనబోయిన రాజేందర్ గారి స్థలము, దక్షిణం: 100 ఫీట్ల ఆర్ & బి రోడ్డు (తొర్రూరు నుండి మహబూబాబాద్)

సం/- **నల్లెల్ల సురేందర్,** న్యాయవాది
ఇంటి నం.1-8-489, హరిత రెసిడెన్సీ,
బాలసముద్రం, హనుమకొండ,
ఫోన్ నెం.9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★HANAMKONDA లోటస్ కాలని, యాదవనగర్ పెట్రోల్‌పంప్ దగ్గర గల నా 166Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్‌లు అమ్మబడును. Cont: 9908585485.
NTW-

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED PLOTS

★★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

WANTED

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

PLOTS FOR SALE

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

WANTED TEACHERS

★Primary Female Teachers to teach(I to v) Telugu & Social And wanted Male warden good salary for fluent English, ELOHIM SCHOOL, Kommala ,wgl, 9390112329,7702026999.
NTW-326339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మహబూబాబాద్ రూరల్: అవగాహన కల్పిస్తున్న జిల్లా సివిల్ కోర్టు జడ్జి సురేశ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: కళాశాల విద్యార్థులు చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా సివిల్ జ డ్జి తిరుపతి అన్నా రు. శనివారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయపరమైన సమస్యలుంటే అధైర్య పడొద్దని, హక్కుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. యువకులు విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలనారు. అపరిచితుల పరిచయాలు మంచివి కావని, పట్టుదలతో చదివి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, టౌన్ సీఐ దేవేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ స్వాతి, సాధిక్‌అలీ, రవికిరణ్, శ్రీనివాస్, రియాజ్, సురేందర్, సరిత, భార్గవి పాల్గొన్నారు.

తొర్రూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

తొర్రూరు: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. వసతి గృహంలో సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ టీ వజన, ఎస్సై జీ ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన పొందాలి

బయ్యారం: ప్రతి ఒక్కరూ పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ కోర్టు అదనపు జూనియర్ సివి ల్ జడ్జి తిరుపతి అన్నారు. అంతర్జాతీయ మానసిక రోగుల దినోత్స వం సందర్భంగా శనివారం బయ్యారం పీహెచ్‌సీని సందర్శించారు. మానసిక వ్యాధితో ఇబ్బంది పడే వారికి సైతం ప్రత్యేక మైన హక్కులు ఉన్నాయన్నారు. వైద్యాధికారి సాగర్, ఎస్సై తిరుపతి ఉన్నారు.

ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్చం ఇస్తున్న చైర్మన్ సంజీవరెడ్డి

ఎంపీ రవిచంద్రను కలిసిన మార్కెట్ చైర్మన్

కేసముద్రం, అక్టోబర్ 19: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి శనివారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డికి ఎంపీ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంజీవరెడ్డి వెంట యాదవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేంరామచంద్రారెడ్డి ఉన్నారు.

డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి : ఎమ్మెల్సీ

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: డ్రైనేజీల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శనిగపురంలో ఎమ్మెల్సీ నిధులతో నిర్మిస్తున్న సైడ్ కాల్వ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ప్రజలకు ప్రధానంగా తాగునీరు, రోడ్డు సదుపాయాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ హరిసింగ్, తోట మల్లయ్య, కందుకూరి శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం అందించాలి

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: హాస్టల్‌లోని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు టైమ్‌టేబుల్ ప్రకారం తరగతులు, స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హాస్టల్‌లో నిరంతరం విద్యుత్ ఉండే విధంగా చూడాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం డైనింగ్‌హాల్, కిచెన్‌షెడ్, స్టడీ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను శనివారం రాత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగుల వార్డులను, వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డ్యూటీ డాక్టర్ల నుచి వివరాలు, డెంగ్యూ, మలేరియా కేసుల గురించి తెలుసుకున్నారు. నిరంతరం రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్‌ను ఆదేశించారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

తొర్రూరు: రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఈ మధుసూదన్

తొర్రూరు, అక్టోబర్ 19: టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఖానాపురం గ్రామంలో తొర్రూరు డివిజనల్ ఇంజినీర్ జీ మధుసూదన్ ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మిడిల్ పోల్స్ కావాలని కోరగా, వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించి ఏ సమస్యనైనా తమకు తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. స్వయంగా సరి చేసుకోవడానికి ప్రయత్నించి విద్యుత్ ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసుకు కెపాసిటర్ బిగించుకోవడం వల్ల కలిగే లాభాలను ప్రత్యక్షంగా రైతులకు చూపించారు. కార్యక్రమంలో తొర్రూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ చలపతిరావు, సబ్ ఇంజినీర్ సుధాకర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. గుడిబండ తండాలో పర్యటించి విద్యుత్ కనెక్షన్ లేని వినియోగదారులు రూ.938 చెల్లించి సర్వీసులను క్రమబద్ధీకరించుకొని గృహజ్యోతి పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు అమర్చాలి

డోర్నకల్: రైతులు విద్యుత్ మోటర్లు అమర్చుకోవాలని మహబూబాబాద్ డివిజనల్ ఇంజినీరు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కలపల్లిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ పొలంలో రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. రైతులందరూ తమ సమస్యలు వివరించారు. కార్యక్రమంలో కురవి అసిస్టెంట్ డీఈ రమేశ్, ఏఈ కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

'అంబేద్కర్ ఓవర్సీస్'కు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకానికి ఎస్సీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నర్మద ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్‌షిప్‌లు వస్తాయని, యూఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్ దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య, ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుకునే వారికి చక్కని అవకాశమన్నారు. ఈ నెల 29లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు..

2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నర్మద ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

30 వరకు ఐటీఐ ప్రవేశాలకు గడువు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఈ నెల 30 వరకు గడువు పొడిగించినట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ట్రేడుల్లో చేరేందుకు పదో తరగతి పాసైన వారు, గత కౌన్సెలింగ్‌లో సీటు రాని అభ్యర్థులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా హాజరు కావచ్చన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, మరింత సమాచారం కోసం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నిత్యావసరాల సరుకుల అందజేత

కురవి, అక్టోబర్ 19: యూట్యూబర్ గంగరబోయిన రఘు సహకారంతో హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి కుమారుడు సిద్ధాంత రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం కురవి గ్రామ శివారులోని సీపీఐ కాలనీలో నివాసముంటున్న వృద్ధురాలు వాగుల పుల్లమ్మకు రెండు నెలల నిత్యావసర వస్తువులను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రఘును ఆయన అభినందించి మాట్లాడారు.ఇతర దాతల చేత పిల్లలకు దుస్తులు, గ్యాస్ సిలిండర్ అందిస్తానని మాట ఇచ్చారు. పార్టీ గ్రామ కార్యదర్శి రమేశ్, వీరన్న, వెంకటమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు, అక్టోబర్ 19: గౌడ కులస్తులకు సమాచారం ఇవ్వకుండా తాటి చెట్లను తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గునగంటి మోహన్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి మాట్లాడారు. నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో గౌడ కులస్తుల తాటి చెట్లను గ్రామానికి చెందిన కందుల దామోదర్‌రెడ్డి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జేసీబీతో తొలగించారన్నారు. ఈ విషయంపై ఈ నెల 8న తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా గౌడ కులస్తులపై కేసులు పెట్టారని ఆరోపించారు. దామోదర్‌రెడ్డి, జేసీబీ ఓనర్ నలమాస రాజుపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కమిటీ సభ్యుడు దొరికిన రామన్న, మండల అధ్యక్షుడు దీకొండ మధు, ప్రధాన కార్యదర్శి నలమాస శ్రీను, నాయకులు మెరుగు కృష్ణ, వెంకన్న, రాంపెల్లి రమేశ్, అశోక్, వీరన్న, శ్రీను, ఏకాంబ్రం, యాకన్న, సారయ్య, మల్లయ్య, భిక్షపతి, రవి, వెంకన్న పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

దంతాలపల్లి: రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మరిపెడ డివిజన్ ఏడీఏ విజయ్‌చంద్ర అన్నారు. శనివారం కుమ్మరికుంట్ల, గున్నెపల్లి, వేములపల్లి గ్రామాల్లో వరి పంటను ఆయన పరిశీలించి దంతాలపల్లిలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వరి పంట ప్రస్తుతం గింజలు, పాలు పోసుకునే దశలో ఉన్నదని, ఈ సమయంలో వ్యాపించే బ్యాక్టీరియాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఏవో వాహిని, ఏఈవోలు దీక్షిత్‌కుమార్, ఉదయ్, రైతులు పాల్గొన్నారు.

ఏవోల సూచనలు పాటించాలి :ఏడీఏ

పెద్దవంగర: వరి, పత్తి, మిర్చి, మక్కజొన్న పంటల్లో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మరిపెడ ఏడీఏ విజయ్‌చంద్ర అన్నారు. శనివారం మండలంలోని కొరిపల్లిలో వరి పంట క్షేత్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏవో స్వామి, ఏఈవోలు యశస్విని, విశ్వశాంతి, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేత

బయ్యారం, అక్టోబర్ 19: మండలంలోని గురిమళ్ల పాఠశాల విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి ఆధ్వర్యంలో ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, బుధవారం, శనివారం వేసుకునేలా ఏకరూప టీ షర్ట్స్ అందించామన్నారు.

విజయ్‌కుమార్‌కు సన్మానం

డోర్నకల్, అక్టోబర్ 19: వెన్నారం గ్రామానికి చెందిన వెగ్గళం విజయ్‌కుమార్ 2024 డీఎస్సీలో జిల్లాలో 46వ ర్యాంకు సాధించి, స్వగ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధువులు విజయ్‌కుమార్‌ను శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

డోర్నకల్, అక్టోబర్ 19: అందనాలపాడు గ్రామానికి చెందిన పోతురాజు వెంకమ్మ(45) శుక్రవారం వ్యవసాయ క్షేత్రం వద్ద పని చేస్తుండగా పిడుగు పడి మృతి చెందింది. శనివారం కిసాన్ పరివార్ సంస్థ సభ్యులు వెంకమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. హరిబాబు, విష్ణునాయక్, భద్రయ్య, ఉప్పలయ్య ఉన్నారు.

బైక్ అపహరణ

నర్సింహులపేట, అక్టోబర్ 19: ఇంటి ఎదుట పార్కు చేసిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండలంలోని పెద్దనాగారం స్టేజీ జీపీలో శనివారం తెల్లవారు జామున జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. పెద్దనాగారం స్టేజీ వద్ద ఉల్లి శ్రీను ఇంట్లో అద్దెకుంటున్న ఉపాధ్యాయుడు నర్సింహారావు శుక్రవారం రాత్రి ఇంటి ఎదుట బైక్‌ను పార్క్ చేశాడు. తెల్లవారుజామున చూడగా బైక్ హ్యాండిల్ తాళం పగులగొట్టి వాహనాన్ని దొంగిలించారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: ఇంటి ఎదుట నిలిపిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. దంతాలపల్లికి చెందిన బుర్ర ముత్తు ఈనెల 16న రాత్రి ఇంటి ఎదుట బైక్‌ను పార్క్ చేశాడు. తెల్లవారు జామున చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినీ కనించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముత్తు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు.

టీచర్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు శ్రీనివాస్‌రావు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కైలైఫ్ ఫౌండేషన్, శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారిచే మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కాసం శ్రీనివాసరావు ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్ఎం విష్ణువర్ధన్ శనివారం తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశంలో అవార్డు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

అంజయ్యకు గోల్డ్ మెడల్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్‌లో భద్రాద్రి జోన్ మానుకోట జిల్లా బీడీ టీమ్‌లో విధులు నిర్వర్తిస్తున్న కే అంజయ్యకు రూమ్‌సెర్చ్‌లో గోల్డ్‌మెడల్ అందించారు. వీఐపీలు, వీవీఐపీలు ఒక ప్రదేశానికి వచ్చినప్పుడు వాళ్లు ఉండే రూమ్‌లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేకుండా చూసుకునే విధానంలో అంజయ్యకు గోల్డ్‌మెడల్ వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు జోన్లు, ఐదు కమిషనరేట్లు పాల్గొనగా, అంజయ్యకు గోల్డ్‌మెడల్ రావడంతో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

చిన్నగూడూరు, అక్టోబర్ 19: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఈ నెల 21న విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ నవ్య తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చు తగ్గులు, లోపాలున్న మీటర్లు మార్చడం, మీటర్ల కేటగిరీల మార్పుపై ఫిర్యాదులు అందించవచ్చన్నారు. చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చిరంజీవి

చిన్నగూడూరు, అక్టోబర్ 19: గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు చిరంజీవి, సురేశ్ అన్నారు. శనివారం మండలంలోని మేఘ్యాతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిగా గ్రామస్తులకు సమాచారం లేకుండానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మండల పరిషత్ అధికారి, గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

నెల్లికుదురు, అక్టోబర్ 19: మండలంలోని కాస్యాతండా(సంధ్యతండా) గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తండావాసులు సంబంధిత అధికారులను కోరారు. శనివారం జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో)కు తండావాసి బానోత్ రాజేశ్ ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ జీపీ కార్యదర్శి గ్రామాభివృద్ధికి వచ్చే నిధులను వినియోగించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిపారు. ఇంటి పన్నులు వసూలు చేస్తూ నకిలీ రశీదులు ఇస్తున్నారని ఆరోపించారు. వీధీ దీపాలు ఏర్పాటు చేయకుండానే బిల్లులు కాజేస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరారు.

పిడుగు పడి కాడెడ్లు మృతి

బయ్యారం, అక్టోబర్ 20: పిడుగు పడి కాడెడ్లు మృతి చెందిన ఘటన మండలంలోని వినోభనగర్‌లో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కోల వెంకన్న చేను వద్ద కాడెడ్లను మేతకు తీసుకెళ్లగా వర్షం పడింది. పక్కన ఉన్న చెట్టు కింద ఎడ్లను కట్టివేయగా పిడుగు పడి అవి మృతి చెందాయి. రూ.లక్ష వరకు నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపాడు. అదేవిధంగా రామచంద్రాపురం జీపీ కొత్తతండాకు చెందిన భూక్యా సాజు ఇంటి సమీపంలో పిడుగు పడడంతో ఇంట్లోని టీవీ, ఫ్రిజ్‌లు కాలిపోయాయి. సాజు కొద్దిసేపు అస్వస్థతకు గురయ్యాడు.

ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు

నెల్లికుదురు/కురవి(సీరోలు), అక్టోబర్ 19: పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్సై, సీరోలు ఎస్సై నగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 8 నుంచి 12వ తరగతి విద్యార్థులకు మొబైల్ ఫోన్ వినియోగం అంశంపై, డిగ్రీ విద్యార్థులకు 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర' అంశంపై ఆన్‌లైన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 27లోపు https://forms.gle/iNv6Y5msJj W8W1Uj7లో లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పోలీస్‌స్టేషన్లలో సంప్రదించాలని సూచించారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

డోర్నకల్, అక్టోబర్ 19: విద్యార్థు లు పౌష్టికాహారం తీసుకుని విద్యలో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారిణి (డీడబ్ల్యూవో) వరలక్ష్మి అన్నారు. శనివారం మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీధర్, ఇందిర రాణి, ప్రశాంతి, విక్టోరియా, లక్ష్మీనర్సయ్య, విజయకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

తొర్రూరు, అక్టోబర్ 19: తొర్రూరు హైస్కూల్‌లో 1974-75లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల గడిచిన సందర్భంగా ఇటీవల సమ్మేళనం నిర్వహించారు. శనివారం హెచ్ఎం లక్ష్మీనారాయణకు మైక్‌సెట్‌ను విద్యార్థులు అందజేశారు.

జీవాలకు టీకాలు వేయించాలి

డోర్నకల్, అక్టోబర్ 19: రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం డోర్నకల్ పశువైద్యశాల నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల క్యాంపును ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి పీ నాగేశ్వరరావు, సిబ్బంది సులేమాన్, చందర్, రజిని, రశీద్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

డోర్నకల్, అక్టోబర్ 19: టీచర్లు సమయపాలన పాటించాలని ఎంఈవో అంగోత్ లక్ష్మా అన్నారు. శనివారం చిల్కోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల రికార్డులు నిర్వహించాలని, ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలన్నారు.

ఎస్సై శ్రీను మృతికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలి

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలుపుతతున్న కమిటీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19: భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన శ్రీరాముల శ్రీను మృతికి కారణమైన సీఐ కంది జితేందర్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గురుమిళ్ల రాజు, సావిత్రి బాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎస్సై శ్రీను న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎస్సై మరణ వాఙ్మూలం ప్రకారం సీఐ జితేందర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీను న్యాయ పోరాట సంఘీభావ కమిటీ నాయకులు పైండ్ల యాకయ్య, వెంకన్న, సామ్యూల్, చక్రవర్తి, వీరన్న, మహేందర్, మోహన్ కృష్ణ, తేజ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.